నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 21, నవంబర్ 2023 పేజీలు: 04





## ఎర్రబెల్లిని ఇంటికి పంపే

# టైం వచ్చింది..

## దగాకోర్ దయాకర్‌ను నమ్మితే అధోగతే..

### 15 ఏళ్లలో పాలకుర్తికి చేసింది శూన్యం..

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఝూన్సీరెడ్డి

పెద్ద వంగర (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 20: మండలం కేంద్రంలోని ఎర్రబెల్లి ఇంటికి పంపే టైం వచ్చింది అని దగాకూర్ దయాకర్ ను నమ్మితే పాలకుర్తి ప్రజలకు అధోగతి తప్ప దని కాంగ్రెస్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్య ర్థి హనుమాండ్ల యశస్విని రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని కాన్వాయ్ గూడెం, గంట్లకుంట, కోరిపల్లి, మోతయ తండా, పోచారం, వడ్డేకొత్త పెల్లి, పెద్దవంగర గ్రామాల్లో ఇంటింటికి కాంగ్రె స్- గడపగడపకు ఝాన్సమ్మ పేరిట కాంగ్రెస్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దయలేని దయాకర్ రావు మాటలు మరోసారి నమ్మి మోసపోతే గోసపడక తప్పదని, దయాకర్ రావు జిమ్మిక్కులు, తాయిలాలకు ఆశపడితే మరో ఐదేళ్ల గోసపడక తప్పదని ఆమె అన్నారు. నియోజకవర్గంలో సరైన విద్యా వసతులు వైద్య వసతులు కరువయ్యాయని, గడిచిన 15 ఏళ్లలో దయాకర్ రావు చేసింది. శూన్యమని,30 సంవత్సరాల క్రితం నుండి మిగతా 2లో..



## నేడు అచ్చంపేటలో

# కాంగ్రెస్ విజయభేరి

- టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రాక
- అచ్చంపేట నలుమూలల నుండి లక్ష మందితో సభ
- కుటుంబ పాలనకు స్వస్తి పలికే రోజులు దగ్గరపడ్డాయి
- నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్రు
- వేలాదిగా తరలిరండి: వంశీకృష్ణ

వివరాలు 02లో..

# మధుయాష్కికి 1969 తెలంగాణ ఉద్యమకారుల మద్దతు



హైదారాబాద్/నేటి ఫోకస్ న్యూస్-నవంబర్ 21: తెలంగాణ రాష్ట్రం ఏర్పడి పదేండ్ల అయినప్ప టికీ తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన ప్పటికీ నిర్లక్ష్యం వహిం చారని తొలి దశ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన ఉద్యమకారుల సంఘం నాయ కులు ఆరోపించారు. గౌరవప్ర దమైన పెన్షన్ ఉచిత బస్సు పాసు వైద్య సౌకర్యం లాంటి కనీస సదుపాయాలను కల్పించలేదని మండిపడ్డారు. కలవడానికి కూడా అపాయింట్మెంట్ ఇవ్వకుండా పదేళ్లు గడిచిపోయాయి కేవలం తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కాంగ్రెస్ పార్టీని నమ్ముతున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారుల మద్దతు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఎల్బీనగర్ ప్రజలు నిఖార్సయిన ఉద్యమ కారుడు మధుయాష్కిని గెలిపించాలని కోరారు. రాష్ట్ర అధ్యక్షులు చక్రహరి రామరాజు ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యక్షులు వనం చంద్రమౌళి, మారం సంతోశ్ రెడ్డి, వెంకటయ్య, చంద్రారెడ్డి, భాస్కర శర్మ, బాలయ్య , గణేష్ యుగంధర్ గార్లతో పాటు తదితరులు హాజరయ్యారు.









# ఎర్రబెల్లిని ఇంటికి పంపే టైం వచ్చింది..



(మొదటిపేజీ తరువాయి..)

తాను ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు చేశానని, గిరిజన తండాల దుస్థితి చూస్తుంటే బాధ కలుగుతుందని ఆమె అన్నారు. దోచుకోవడానికి దాచుకోవడానికి తాను రాజకీయాల్లోకి రాలేదని, ప్రజలకు సేవ చేసేందుకు రాజకీయాలకు వచ్చానని, ఆడపడుచుగా ఆదరించి ఒక్క అవకాశం ఇస్తే మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ ఐదేళ్లు సేవ చేస్తానని ఆమె అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం, ప్రతి ఇంటా సంక్షేమం చేకూరుతుందని, పేదల సంక్షేమం కోసమే విద్యార్థుల చదువుకు రూ. 5 లక్షలు,రూ.500 కే గ్యాస్ సిలిండర్,ప్రతి మహిళకు నెలకు రూ.2,500, రూ.200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రైతులకు 15 వేలు, రైతు కూలీలకు రూ. 12 వేలు, పంట ఉత్పత్తులకు రూ.500 బోనస్, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, పింఛన్ రూ.4 వేలకు పెంపు వంటి ప్రజా రంజక ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అమలు చేసేందుకై రూపొందించడం జరిగిందన్నారు.ప్రజలు తమ భవిష్యత్తును ఆలోచించుకొని కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆమె కోరారు.నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను గౌరవించి ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియమ్మకు ప్రజలు ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని,ఆడపడుచుగా ఆదరించి గెలిపిస్తే ఎమ్మెల్యేగా తనకు వచ్చే వేతనాన్ని కూడా ప్రజల కోసమే ఖర్చు చేస్తూ పాలకుర్తి నియోజకవర్గం ను అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుపుతానని ఆమె చెప్పారు. అధికారం ఎప్పుడు శాశ్వతం కాదని దయాకర్ రావు బెదిరింపులకు అధికార పార్టీ బెదిరింపులకు ఎవరు భయపడాల్సిన పనిలేదని, అండగా ఉంటూ అందరినీ కాపాడుకుంటానని కార్యకర్తలు అధైర్య పడాల్సిన అవసరం లేదని,కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదని ఆమె హెచ్చరించారు. మంత్రి ఎర్రబెల్లి కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు పెట్టి బెదిరించి భయభ్రాంతులకు గురిచేసి గెలవాలని చూస్తున్నాడని,ఆ పప్పులు పాలకుర్తిలో ఉడకమన్నారు. 10 రోజులు కష్టపడి పని చేయండి.. ఐదేళ్లు మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ సేవ చేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ నాయకులు మహిళలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేడు అచ్చంపేటలో కాంగ్రెస్ విజయభేరి

**ఉమ్మడి మహబూబ్‌గర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ నవంబర్ 20:**

నేడు అచ్చంపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ విజయభేరి భారీ బహిరంగ సభ ఉండబోతుందని కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. అచ్చంపేట పట్టణంలోని సోమవారం రాష్ట్ర టి పి సి సి ఉపాధ్యక్షుడు మల్లు రవి, వంశీకృష్ణ స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...... కెసిఆర్ కుటుంబ పాలనకు స్వస్తి పలికే రోజులు మరికొన్ని రోజులే ఉన్నాయన్నారు. 2014లో సీఎం కేసీఆర్ ఇచ్చిన మాట మర్చిపోయి మతిభ్రమించి ఉపదంపుడు ప్రసంగాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ముఖ్యంగా మనం నల్లమల్ల యువ లీడర్ రాష్ట్ర టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ మెనూపేస్టుపై సంతకం చేసి ప్రజలకు సంక్షేమ పథకాలు అందచేస్తారన్నారు. ముఖ్యంగా మన ప్రాంత వాసి అచ్చంపేట అన్ని రంగాలలో గతంలో ఎన్నడలేని విధంగా అభివృద్ధి చేస్తారని, అదేవిధంగా నాగర్ కర్నూల్ జిల్లాతో పాటు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందన్నారు. మన ప్రాంతవాసి ఎన్నో సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని తన ఊపిరి దేయంగా పనిచేస్తూ, నిరంతరం ప్రజల్లో మమేకమై తిరుగుతున్న డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ను మనమందరం ఓటేసి గెలిపించుకోవాలన్నారు. ఈ ప్రాంత ప్రజలు బీఆర్ఎస్ పార్టీ అవినీతి పాలనకు స్వస్తి పలికి ఇంద్రమ్మ రాజ్యం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. వలసవాదిని తరిమికొట్టి స్థానికున్ని గెలిపించుకోవాలని ఈ సందర్భంగా కోరారు. నేడు జరగబోయే విజయబేరీ సభకు అచ్చంపేట నలుమూలల నుండి ప్రజానీకం తరలిరావాలని కోరారు. ఈ బహిరంగ సభకు లక్షకు పైగా ప్రజలను తరలించేందుకు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి భావినీ రెడ్డి, టి పి సి సి రాష్ట్ర అధ్యక్షుడు మల్లు రవి, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, పార్టీ ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# నాటు సారా అక్రమంగా తరలిస్తున్న వ్యక్తి పరార్

■ బైక్ సీజ్, మహిళ అరెస్ట్

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారకొండ వెంకటేష్ నవంబర్ 20:**

అచ్చంపేట మండల పరిధిలోని దర్శనగడ్డ తండా సమీపంలో ఎక్సైజ్ శాఖ సిఐ కృష్ణయ్య, ఎస్సై బాలరాజు తమ బృందంతో సోమవారం రూట్ వాచ్ నిర్వహిస్తుండగా అక్రమంగా తరలిస్తున్న ఏ వన్ అనే వ్యక్తి తన బైకు అక్కడే వదిలేసి పరారీ కావడం జరిగిందని సీఐ కృష్ణ తెలిపారు. ద్విచక్ర వాహనంపై అక్రమంగా తరలిస్తున్న 12 లీటర్ల నాటు సార పట్టుబడిందన్నారు. పరారైన వ్యక్తితో పాటు ఎటుగా ఉన్న మహిళ బుజ్జిని అదుపులోకి తీసుకోవడం జరిగిందని సిఐ తెలిపారు. ఒకరిపై కేసు నమోదు చేసి బైక్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ సతీష్ కుమార్ సిబ్బంది ఉష, జ్యోతి, ఆంజనేయులు సిబ్బంది పాల్గొన్నారు.









# ఓటింగ్ శాతం పెంపునకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి

- లింగాల మండలంలో పోలింగ్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్
- పోలింగ్ బూతుల దగ్గర ఓటర్లకు మౌలిక వసతులు కల్పించాలి
- కలెక్టర్ పీ.ఉదయ్ కుమార్

**ఉమ్మడి మహబూబ్‌నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్‌న్యూస్) -చారగొండ వెంకటేష్ నవంబర్ 20:**

ఈనెల 30వ తేదీన ఎన్నికలు సందర్భంగా సంబంధిత అధికారులు ఓటర్ శాతం పెంచి, పకడ్బద్ది చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టర్ మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అచ్చంపేట నియోజకవర్గ పరిధి లింగాల మండలంలోని అంబటిపల్లి, లింగాల, బాకారం గ్రామం లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ పర్యటించారు. ఆయా గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ స్టేషన్ల నెంబర్ 192,193,194,195,200,205,185 పలు పోలింగ్? కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఆయా గ్రామాలలో పోలింగ్? కేంద్రాలల్లో ఎన్నికల నిబంధనల అనుసరించి అధికారులు ఏర్పాటు చేసిన సౌకర్యాలు విద్యుత్?, ఫ్యాన్ల ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తంచేశారు. లింగాల పోలింగ్ కేంద్రంలో ర్యాంపు ఎత్తుగా ఉండడాన్ని గమనించిన కలెక్టర్ దివ్యాంగులు వీల్ చైర్ తో వచ్చే విధంగా తక్కువ ఎత్తులో ర్యాంపు నిర్మాణం చేపట్టాలని సూచించారు. లింగాల మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లకు 22వ. తేదీ వరకు 100% ఓటర్ స్లిప్పుల పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్? రోజు కేంద్రాలకు వచ్చే ఓటర్లకు తాగునీటి వసతి సౌకర్యాలతో పాటు మహిళలు, పురుషులకు వేరుగా టాయిలేట్లు ఏర్పాటు చేయాలన్నారు. ముఖ్యంగా వాటికి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికలకోర్డు అమలు ఉండటంతో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆయా కేంద్రాలను పర్యవేక్షించాలన్నారు. కేంద్రాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టి కి తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. పోలింగ్? కేంద్రాల్లో ఓటింగ్?శాతం పెంచేలా అధికారులు చర్యలు తీసుకొవాలన్నారు. బిఎల్వోలు తమ పరిధిలోని ఓటర్లకు ఓటర్ స్లిప్పులను పంపిణీ చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా యువత, మహిళ ఓటర్ల పై దృష్టి సారించాలన్నారు. పోలింగ్ రోజు ప్రతి ఓటు హక్కు కలిగిన వారంతా తమ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకొనేలా గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల నిబంధనలు తూచా తప్పకుండా పాటించడంతో పాటు అలసత్వం ప్రదర్శించవద్దని అధికారులను కలెక్టర్? హెచ్చరించారు. కలెక్టర్ వెంట లింగాల యంపిడీఓ బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి..

- ఓటు అస్త్రంతో బీఆర్ఎస్‌కు బుద్ధి చెప్పాలి
- తొర్రూర్ పట్టణ స్థానిక కౌన్సిలర్ రోజా ప్రభుదాస్, యువ నాయకుడు శ్రావణ్



**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 20:**

కాంగ్రెస్ తోనే యువత అభివృద్ధి సాధ్యమని, పార్టీ అభ్యర్థులు గెలిస్తేనే ఉపాధి అవకాశాలు దక్కు తాయని తొర్రూర్ కౌన్సిలర్ తూనం రోజా ప్రభుదాస్,యువ నాయకుడు తూనం శ్రావణ్ కుమార్ లు అన్నారు.పాలకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపు కోరుతూ కాంగ్రెస్ యువజన నాయకుడు తూనం శ్రావణ్ ఆధ్వర్యంలో పట్టణం లోని బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.సుమారు 2 వే ల మందితో సోమవారం డివిజన్ కేంద్రంలో గడపగడప ప్రచారం చేశారు. బస్టాండ్ సెంటర్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగిం ది. అనంతరం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటిం టికి కాంగ్రెస్ ఆరు గ్యారెంటీల కరపత్రాలను అందజేశారు. అనంతరం కౌన్సిలర్ రోజా, యూత్ నాయకుడు శ్రావణ్ లు మాట్లాడుతూ...6 పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచిన దయాక ర్‌రావు పాలకుర్తి నియోజక వర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు.ఝాన్సీ రెడ్డి, యశస్విని రెడ్డిలు ఆస్తులు కూడబెట్టేందుకు రాజకీయాల్లోకి రాలేదని, ప్రజా సేవ చేసేం దుకే వచ్చారని స్పష్టం చేశారు. అమెరికా నుంచి వచ్చిన వాళ్లు అమెరికాకే వెళతారని గులాబీ నాయకులు దుష్ప్ర చారం చేస్తున్నారని, ఎర్రబెల్లి ఓడిపోయాక వెళ్ళేది అమెరికా కేనని స్పష్టం చేశారు. పదవిలేని సమయంలోనే ప్రజాసేవకు వందల కోట్లు ఖర్చు చేసిన ఘనత ఝాన్సీ రెడ్డి కుటుంబా నిదని గుర్తు చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే పార్టీ కాంగ్రెస్ అన్నారు. బీఆర్ఎస్ బుటకపు హామీలు ఇస్తుంద న్నారు.పేదల సొంత ఇంటి కలను నెరవేర్చలేదన్నారు. యువ కులకు ఉద్యోగాలు కల్పించాల్సింది బెల్ట్ షాపులు పెంచి తాగుడుకు బానిస ల్ని చేసిందన్నారు. కాంగ్రెస్ అధికా రంలోకి రావడం ఖాయమని వెంట నే ఇళ్ల స్థలాలు ఇవ్వడంతో పాటు ఇళ్ళు కట్టుకునేందుకు ఒక్కొక్కరికి రూ.5 లక్షలు ఇవ్వనుందన్నారు. యశస్విని రెడ్డిని గెలిపిస్తే వచ్చే జీతాన్ని సైతం ప్రజా సేవకే వినియోగిస్తారన్నారు. కాంగ్రెస్ ప్రవేశ పెట్టిన ఆరు గ్యారంటీ స్కీంలు తప్పక అమలు అవుతాయన్నారు. కాంగ్రెస్ గెలుపు తథ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి మాజీ సభ్యుడు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జిల్లా నాయకులు పెదగాని సోమయ్య,తిరుపతి రెడ్డి, చిత్తలూరి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమరాజశేఖర్, స్థానిక కౌన్సిలర్లు భూసాని రాము, నర్కూటి గజానంద్, నాయకులు బిక్షం గౌడ్, ధరావత్ సోమన్న,సర్వి వెంకన్న, కోటగిరి సుదర్శన్, అలువాల సోమయ్య, వెంకటే శ్వర్లు, కుశాల్, రాంబాబు, ముదసాని సురేష్, రామ్మూర్తి యాదవ్, వెంకన్న యాదవ్, సాయి ముఖేష్, మనోహర్, రామ్మూర్తి, అరుణ్ పాల్గొన్నారు.







# సీపీఐ బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి యశస్వినిరెడ్డి గెలుపునకు ఇంటింటి ప్రచారం

**తోరూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 20:**

మండలం కేంద్రం లోని వెలికట్ట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు భారత కమ్యూనిస్టు పార్టీ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపుకై గడపగడప ప్రచార కార్యక్రమం ఉత్సాహంతో కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది వెలికట్ట కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షులు ప్రతికంఠ దేవేందర్ రాజ్ ఆధ్వర్యంలో యశస్విని రెడ్డి గెలుపు కోసం గడపగడప ప్రచారం కార్యక్రమం చేయడం జరిగింది..ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను అదేవిధంగా ఆరు గ్యారంటీలను వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి యశస్విని రెడ్డి గెలుపు తథ్యమని గెలుపు కోసం పనిచేస్తున్న ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటుందని యశస్విని రెడ్డి గెలుపు కోసం సైనికుల పని చేయాలని ఆరు గ్యారెంటీలు బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని ప్రవేశపెట్టడం జరిగింది దీనివల్ల పేద మధ్యతరగతి ప్రజలకు లాభం జరుగుతుందని అందరు కష్టపడి పని చేయాలని యశస్వి రెడ్డి గెలుపు కోసం కంకణ బదులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోమల దామోదర్ రావు, సిపిఐ మండల సహాయ కార్యదర్శి బందు మహేందర్,కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్, గ్రామ ఉప సర్పంచ్ దీకొండ యాకన్న, ప్రచార కమిటీ బాధ్యులు దీకొండ సంపత్, సీనియర్ నాయకులుచామకూరి సోమయ్య, భోగ ఈశ్వరయ్య, అనంతపురం వెంకన్న గౌడ్, బంధు వెంకన్న, సంజీవ, మల్లేష్వార్డు సభ్యులు యూత్ నాయకులు వీరమనేని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో ఘనంగా జాతీయ బాలల హక్కుల దినోత్సవం

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్)-చారగోండ వెంకటేష్ నవంబర్ 20:**

అచ్చంపేట మండల పరిధిలోని హాజీపూర్ సెక్టర్లోని నడింపల్లిలో కేజీబీవీ పాఠశాలలో జాతీయ బాలల హక్కుల దినోత్సవం సందర్భంగా సోమవారం ఘనంగా నిర్వహించు కోవడం జరిగింది. ఈ బాలల హక్కుల దినోత్సవం ఉద్దేశించి సిడిపిఓ దమయంతి మాట్లాడుతూ.. బాలల హక్కుల గురించి జీవించే హక్కు, విద్య హక్కు, రక్షణహక్కు, భాగస్వామ్యపు హక్కుల గురించి సంపూర్ణంగా విద్యార్థులకు వివరించారు. ప్రతి ఒక్కరూ విద్యా రంగంలో బాగా చదువుకొని ఒక విలువైన ఉన్నత స్థానాన్ని పొందాలన్నారు. జీరో నుండి 18 సంవత్సరాల లోపు ఉన్న బాల బాలికలు వివాహాలు చేసుకున్నట్లయితే చట్టరీత్య చర్యలు తప్పవని హెచ్చరించారు. 18 సంవత్సరాలు నిండిన తర్వాత మాత్రమే వివాహాలు చేసుకోవాలని సూచించారు. బేటి బచావో, బేటి పడవో కార్యక్రమము బాలల సంక్షేమం కోసం వారి చదువుల కోసం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పథకము అన్నారు. లింగ వివక్షత, బ్రూణ హత్యలు ఆడపిల్లల లైంగిక వేధింపులకు గురికాకుండా, బాలికలకు పౌష్టికాహారము అందించడము అనే అంశాల పైన చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిడిపిఓ దమయంతి, కేజీబీవీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కుసుమ. పాఠశాల అధ్యాపకులు, డిసిపియు సృజన, ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేంద్ర, అంగన్వాడి టీచర్ పాల్గొనడం జరిగింది.



## కలెక్టర్కు ఫిర్యాదు చేసిన మంగళ పెల్లి పళ్ళ మధు కుమార్

- డబుల్ బెడ్ రూమ్లకు డబ్బులు ఇచ్చినా పని ఆపడం ఎంతవరకు సమంజసం
- బాధితుని కుటుంబ సభ్యుల ఆవేదన

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 20:**

పట్టణ కేంద్రం లోని సోమవారం కలెక్టర్ ఆఫీస్ లో ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ శశాంక్ తొర్రూర్ పట్టణ%శీ% ఆరో వార్డు అంబేద్కర్ నగర్ కు చెందిన మంగళ పెల్లి మధు కుమార్ డబుల్ బెడ్ రూమ్ లో అవకతవకల గురించి వినతి పత్రాన్ని సమర్పించారు..ఈ సందర్భంగా పళ్ళ మధు కుమార్ మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ లు మంజూరు అయిన తర్వాత పనిని మధ్యలో ఆపిన తర్వాత,



మేము కుటుంబ సభ్యులు కలిసి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ను కలిసిన తర్వాత డబుల్ బెడ్ రూముల పని మొదలైందని అన్నారు..కాంట్రాక్టర్ కి ఒక లక్ష 15 వేల రూపాయలు ఇచ్చారని అన్నారు..ఈ మధ్యకాలంలో ఖమ్మం బహిరంగ సభకు వెళ్ళినందుకు పాలకుర్తి కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు మా తమ్ముడు సుదన్ వెళ్లినందుకు మళ్లీ డబుల్ బెడ్ రూమ్ ను మధ్యలో ఆపివేసే ఇబ్బంది గురి చేస్తున్నారు..తొర్రూర్ మున్సిపల్ చైర్మన్ మంగళపెల్లి రామచంద్రయ్య బెది రిస్తున్నాడని బాధితుడు కలెక్టర్ కి విన్న పించడం జరిగింది, వెంటనే స్పందించిన జిల్లా కలెక్టర్ ఎమ్మార్వో గారికి తెలియజేసి మీ సమస్యను పరిష్కరిస్తారని హామీ ఇవ్వడం జరిగింది, నాకు న్యాయం చేయాలని మధు కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## అమరుల ఆశయాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్న బీఆర్ఎస్

**తొర్రూర్ (నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 20:**

మండల కేంద్రంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన డాక్టర్.ధర్మారపు నాగన్న,తొర్రూర్ బీఆర్ఎస్ అధికార ప్రతినిధి పదవికి తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బీఆర్ఎస్ పార్టీలో గ్రామ మండల స్థాయిలలో పార్టీ బలపరిచిన వార్డు, సర్పంచి,ఎమ్మెల్యేలను గెలిపించడంలో తన వంతు పాత్ర ఉందన్నారు.2014లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమరవీరుల కుటుంబాలను, విద్యార్థి ఉద్యమకారులను నిరుద్యోగులను,దళితులను కార్మికులను,మేధావులను పూర్తిగా అణచివేయడం వేయడం జరిగింది.ముఖ్యంగా టీఎస్పీఎస్సీ ఉద్యోగ నియమాకంలో కేసీఆర్ గవర్నమెంట్ పూర్తిగా వైఫల్యం చెందిందని తెలిపారు.దీనివలన సుమారు 40లక్షల మంది నిరుద్యోగులు జీవితాలు నాశనం అయ్యాయన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త, జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ ఆలోచనకు, ఆశయాలను తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని పేర్కొన్నారు.

